vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను

వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 52 ఆదివారం , మార్చి 22, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## హర్మూజ్ జలసంధిని తెరవండి

### - ఇరాన్‌కు 22 దేశాలు విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,మార్చి 21 :** హర్మూజ్ జలసంధిని తెరవాలని ఇరాన్‌కు 22 దేశాలు విజ్ఞప్తి చేశాయి. దాడులు కూడా ఆపాలని కోరాయి. చమురు క్షేత్రాలు, వాణిజ్య నౌకలపై దాడులను ఖండించాయి. ఇరాన్ చర్యల వల్ల అన్ని దేశాలపై దుష్ప్రభావం పడుతోందని మిగతా2లో...

## తమిళనాడు, కేరళను ఆనుకుని ఉపరిత ఆవర్తనం

- 24 వరకు ఉరుములు, మెరుపులతో వర్షం

- వాతావరణ కేంద్రం వెల్లడి






## ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,మార్చి 21 :** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?

● నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం ● కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం ● సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం ● ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్ ● ప్రాంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా ● మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట,మార్చి 21 :** సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్తానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు. సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా



కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

హైదరాబాద్ ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు




## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

● భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు

● రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం

● సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు




# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం

రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలు: రాహుల్



**న్యూఢిల్లీ,మార్చి 21 :** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పత నం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి మిగతా2లో...

## ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

- వాటికి చట్టబద్ధత కల్పించాలని ప్రైవేట్ బిల్లు పెడతాం

- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,మార్చి 21 :** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ మిగతా2లో...



## ఉద్యోగలు పదవీ విరమణ వయసు పెంపు

- 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,మార్చి 21 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసును సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై శనివారం మిగతా2లో...

## జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

● పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి

● పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత

● భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి



**జగిత్యాల,మార్చి 21 :** పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మిగతా2లో...

# శ్రమ ఫలితం మాది... శిలాఫలకాలు మీవా?

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మేట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్ధాంతరంగా రద్దు చేశారు. ఇప్పటికైనా రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. మన ప్రాంతంలో సన్‌ఫ్లవర్ కూడా బాగా సాగు చేస్తున్నారని.. దానికి కూడా ఈరోజు కొనుగోలు కేంద్రం ప్రారంభించామని హరీశ్‌రావు తెలిపారు. సన్‌ఫ్లవర్‌కు క్వింటాల్‌కు రూ. 7721 మద్దతు ధర ఉందని.. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆదాయం పొందాలని సూచించారు. సన్‌ఫ్లవర్ తక్కువ కాలంలో పూర్తయ్యే పంట.. దీనివల్ల అధిక ఆదాయంతో పాటు మంచి దిగుబడి కూడా వస్తుందని అన్నారు. పంట మార్పిడికి కూడా ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ యాసంగిలో మన సిద్దిపేట ప్రాంతంలో ఇంత మంచి దిగుబడి వస్తుందంటే, ఈ స్థాయిలో పంటలు పండుతున్నాయంటే దానికి ఏకైక కారణం కాళేశ్వరం ప్రాజెక్టే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఒకప్పుడు సిద్దిపేట నియోజకవర్గంలో యాసంగి సాగు కేవలం 8 వేల ఎకరాలు మాత్రమే ఉండేది. కానీ ఇవాళ కాళేశ్వరం జలాల పుణ్యమా అని అది పదింతలు పెరిగి ఏకంగా 80 వేల ఎకరాల్లో యాసంగి సాగు జరుగుతోందని తెలిపారు.


# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

**హైదరాబాద్,21 :** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగను శనివారం జరుపుకుంటున్నారు.

# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

**● అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు**

**రంగారెడ్డి,మార్చి 21 :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ



ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ÷ూజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లేస్తున్నారు సిట్ అధికారులు.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

**● భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు ● రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం**

**● సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు**

**సిద్దిపేట,మార్చి 21 :** సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు. సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు. సంప్రదాయ పంటలను సాగు చేసి నష్టాలు చవిచూసిన రైతులకు అధిక దిడుబడులు సాధించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిష్కరించిన నూతన వంగడాలు ఇవి. వరి రకాలు తెలంగాణ సోనా, కె.యన్.ఎమ్ 1638, కంది డబ్ల్యూఆర్జీ 255, పెసర ఎం.జి.జి. 385, వేరుశనగ జేసీజీ 2141, ఆముదం పీసీఎస్ 262, తెలంగాణ జొన్న, పాలెం రాగి వంటి సంకర జాతి విత్తనాలను ప్రదర్శించారు.

# హర్మూజ్ జలసంధిని తెరవండి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నాయి. ఈమేరకు యూఏఈ, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, డెన్మార్క్, బహ్రెయిన్ తదితర దేశాలు సంయుక్త ప్రకటన చేశాయి. గల్ఫ్‌లోని నిరాయుధ వాణిజ్య నౌకలు, చమురు, గ్యాస్ కేంద్రాలు సహా పౌర మౌలిక సదుపాయాలపై ఇటీవల ఇరాన్ జరిపిన దాడులు, హర్మూజ్ జలసంధిని మూసివేయడాన్ని ఖండిస్తున్నాం. సముద్ర చట్టాలకు సంబంధించి ఐరాస ఒప్పందంతో పాటు స్వేచ్ఛాయుత నౌకాయానం అనేది అంతర్జాతీయ చట్టంలో ఓ ప్రాథమిక సూత్రం. ఇరాన్ చర్యలు ప్రపంచంలోని అన్ని ప్రాంతాల ప్రజలపై, ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలపై ప్రభావం పడుతోందని యూఏఈ విదేశాంగ శాఖ ఓ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఇందులో 22 దేశాలు సంతకాలు చేశాయి.

# తమిళనాడు, కేరళను ఆనుకుని ఉపరిత ఆవర్తనం

**చెన్నై,మార్చి 21 :** మన్నార్ గల్ఫ్ నుంచి దక్షిణ కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, తమిళనాడు, పరిసరాల్లో కేరళ ఆనుకొని ఏర్పడిన ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 24 వరకు ఉరుములు, మెరుపులతో వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలో తిరుచ్చి, పెరంబలూరు, అరియలూరు జిల్లాల్లోని ఒకటి, రెండు ప్రాంతాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. ఈ నెల 24వ తేది వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లోని ఒకటి, రెండు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి భారీవర్షం కురిసే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల్లో ఆకాశం మేఘావృతంగా ఉంటూ కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవు తాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశర కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు.. సామాన్యుడి పళ్లెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఉద్యోగలు పదవీ విరమణ వయసు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమైన మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, నారాయణ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. వయసు సడలింపు అంశాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిరాకరించగా.. కూటమి ప్రభుత్వం మాత్రం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపుపై ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మేలుచేసే నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతించారు. ఈ మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ఉద్యోగులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమకు మేలు చేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన ÷ల్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టం ÷ల్‌పై సంతకం చేశారని ఉభయ సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని ప్రస్తావించారు.

# జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు.

# నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

**– పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి, లింగాల మహేష్ గౌడ్**



**వార్త ప్రతిక:-మరిపెడ :**అసెంబ్లీలో ఆర్థిక మంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్.ఉద్యోగ.ఉపాధ్యాయులను నిరాశపరిచిందని పిఆర్టీయు మరిపెడ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి లింగాల మహేష్ బాబు అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో విద్యకు సరిపోవు కేటాయింపులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. బడ్జెట్లో పెండింగ్ బిల్లులు,పిఆర్సి ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. కొఠారి కమిషన్ ప్రకారం ప్రభుత్వ పాఠశాల బాగోగులు, గ్రామీణ ప్రాంతానికి చెందిన ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో. విద్యనభ్యసిస్తున్నారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మెరుగుపడాలంటే 15 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. రెండేళ్లుగా పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉధ్యాయుల పెండింగ్ బిల్లులు,పెండింగ్ డీఏ బకాయిల గురించి ఈ బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం విచారకమన్నారు.ఈ సమావేశంలో సంఘ బాధ్యులు లింగన్న.రాంమోహన్,యాకయ్య,సునిల్ కుమార్, కరుణాకర్, వెంకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 21:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సాయిబాబా నగర్‌లో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు నిర్వహించిన రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, పవిత్రమైన ఈద్ పండుగను జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ పండుగ మనసులను కలిపే కరుణ, ఉదారత, ఐక్యత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి తీసుకురావాలని, అన్ని వర్గాల మధ్య సోదరభావాన్ని మరింత బలపరచాలని ఆకాంక్షించారు. సమాజంలో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి చేకూరాలని ఆశిస్తూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, ఖలీల్, బహదూర్ ఖాన్, గౌస్ ఖురేషి, బబ్లు, సలీం, రజాక్ బాయ్, ముజాహిద్, ఆసిఫ్, లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, సిహెచ్ బుచ్చిరెడ్డి, మన్నే రాజు, సంజీవ్, శంకర్, టైగర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్న రావుల శేషగిరి



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 21:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలో లెనిన్ నగర్ ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్, తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి ఈద్గాను సందర్శించారు.ప్రార్థనలు ముగించుకున్న అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్"శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ పండుగ సమాజంలో ప్రేమ, సోదరభావం, ఐక్యతను పెంపొందించే పవిత్ర సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి సఖ్యతతో జీవించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు, నాయకులు పాల్గొని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

# ముస్లింసోదరులకురంజాన్ శుభాకాంక్షలు తెలిపినమాజీ సర్పంచ్,సూర్య ప్రకాష్ రెడ్డి



**వార్త పత్రిక,నారాయణపేట జిల్లా :**ఉట్కూర్ గ్రామంలోని ముస్లిం సోదరుల కురంజాన్ శుభాకాంక్షలు, తెలిపిన మాజీ సర్పంచ్,సూర్య ప్రకాశ్ రెడ్డి,మరి యు మండల ధ్యక్షులు,విశ్వేశ్వర్ రెడ్డి,మరియు నాయకులు గ్రామ పెద్ద లు యువకులు ముస్లిం సోదరుల కు శు భాకాంక్షలు తెలిపారు

# శ్రీరాములకుంట పార్కులో ప్లాస్టిక్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమం





**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 21:** నిజాంపేట సర్కిల్ పరిధిలోని బండారి లేఅవుట్ శ్రీరాములకుంట పార్కులో ప్లాస్టిక్ వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాన్ని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా "ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం – – పర్యావరణాన్ని కాపాడుకుందాం", "ప్లాస్టిక్ బ్యాగులు వద్దు – – క్లాత్, జ్యూట్ బ్యాగులు ముద్దు" అనే నినాదాలతో శనివారం నిజాంపేట సర్కిల్‌లోని బండారి లేఅవుట్ శ్రీరాములకుంట పార్కులో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సిఎస్ఆర్ కార్యక్రమం కింద ఒరాకిల్ వాలంటీర్స్‌తో కలిసి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్క్‌లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం, కేవలం ఒక గంటలోనే సుమారు 6 బ్యాగుల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం గమనార్హం.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకర స్థాయికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్కులకు వచ్చే ప్రజలు తినుబండారాల కవర్లు, వాటర్ బాటిల్స్ వంటి ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తప్పనిసరిగా డస్ట్‌బిన్లలో వేయాలని సూచించారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు పరిశుభ్రతపై అలవాట్లు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారాల్లో మాంసం కొనుగోలు సమయంలో ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ఇంటి నుంచే టిఫిన్ బాక్సులు తీసుకెళ్లడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చని అన్నారు. వారాంతపు సంతలు, సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాలకు వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ సంచులకు బదులుగా జ్యూట్, క్లాత్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

పర్యావరణంలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు దోమల పెరుగుదలకు కారణమవుతున్నాయని, ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలకు ఇది ప్రధాన కారణమని పేర్కొన్నారు. చిన్నచిన్న మార్పులతోనే ప్లాస్టిక్ సమస్యను నియంత్రించవచ్చని, సమాజంలో అవగాహన పెంచడం కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒరాకిల్ వాలంటీర్స్ బృందానికి, కాలనీవాసులకు, కార్యక్రమానికి ప్రత్యక్ష, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.

# ఏపీ టీడీపీలో తీవ్ర విషాదం: మాజీఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి మృతి..

**వార్త పత్రిక ప్రతినిధి అనంతపురం :** మాజీమంత్రి రఘు వీర రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, అనంత వెంకట రామిరెడ్డి, మాజీ ఎంపీ, తలారి రంగయ్య,, సంతాపం.రంజాన్ పర్వదినం వేళ తెలుగుదేశం పార్టీలో విషాదం చోటు చేసుకుంది. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి (80) మృతి చెందారుగత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రిలో హనుమంతరాయ చౌదరి చికిత్స పొందుతున్నారు. అయితే శనివారం తెల్లవారుజామున పరిస్థితి విషమించడంతో హనుమంతరాయ చౌదరి తుది శ్వాస విడిచారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు హనుమంతరాయ చౌదరి.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఇకపోతే ఉన్నం హనుమంతరాయ చౌదరి అంత్యక్రియలు ఆదివారం ఉదయం ఆయన స్వగ్రామమైన ఎర్రంపల్లిలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారుబి .ఉన్నం మరణం టీడీపీకి తీరని లోటు:

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొంతకాలంగా గుండె, శ్వాసకోశ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. హనమంతరాయ చౌదరి మరణ వార్త తెలియగానే టీడీపీ శ్రేణులు, నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతి పట్ల ఆయన మృతి కళ్యాణదుర్గం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని అన్నారు. వార్డు సభ్యుడిగా ప్రజాసేవను



ప్రారంభించి, సర్పంచ్‌గా, మార్క్ ఫెడ్ చైర్మన్‌గా, 10 ఏళ్ల పాటు అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పని చేశారని సీఎం గుర్తు చేసుకున్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపారని కొనియాడారు. పార్టీ బలోపేతానికి హనుమంతరాయ చౌదరి ఎనలేని సేవలు అందించారని అన్నారు .హనుమంతరాయ చౌదరి మృతికి తలారి రంగయ్య, రఘువీరారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి నివాళికళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతి పట్ల మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి, వైఎస్ఆర్సిపి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన హనుమంతరాయ చౌదరి పార్థివదేహాన్ని శనివారం కళ్యాణదుర్గం మండలం యర్రంపల్లిలోని ఆయన నివాసంలో వీరు సందర్శించారు.ఈ సందర్భంగా ముగ్గురు నేతలు కలిసి హనుమంతరాయ చౌదరి భౌతికకాయంపై పూలమాలలు ఉంచి ఘనంగానివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.హనుమంతరాయ చౌదరి రాజకీయ నేపథ్యంబి ఇకపోతే ఉన్నం హనుమంతరాయ చౌదరి తన రాజకీయ జీవితాన్ని కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ టీడీపీలో కీలక నేతగా మారారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా, సింగిల్ విండో అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1998 నుంచి 2004 వరకు మార్ఫెడ్ ఛైర్మన్‌గా పనిచేశారు. పదేళ్లపాటు(2000-2010) అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతేకాదు పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడిగా సేవలు అందించారు. ఈ క్రమంల 2014 ఎన్నికల్లో కళ్యాణదుర్గం అసెంబ్లీ టికెట్ కేటాయించగా...ఆయన పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కూటమిగా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలిసి పోటీ చేయడంతో ఆయనకు టికెట్ దక్కలేదు.అయినప్పటికీ పార్టీకి విధేయుడిగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో తనకు లేదా తన కుమారుడు మారుతి చౌదరికి టికెట్ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరారు. అయితే ఆ ఎన్నికల్లో అమిలినేని సురేంద్రబాబుకు అవకాశం లభించిందిబి . అయినప్పటికీ హనుమంతరాయ చౌదరి పార్టీకి విధేయుడిగానే కొనసాగారు. ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఇకపోతే ఉన్నం హనమంతరాయ చౌదరికి ముగ్గురు కుమారులు వీరేశ్ చౌదరి, మారుతి చౌదరి, ఉదయభాస్కర్ చౌదరి సంతానం

# రైతు భరోసా నిధులు విడుదల

**– తెలంగాణ అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నా రైతులు**

**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :**భరోసా డబ్బులు జమ కానున్నాయి, యాసంగి, సీజన్ ప్రారంభం నుంచి పెట్టుబడి సహాయం కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు ఈ క్రమంలోనే ఈనెల 22 నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలోని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారువ్యవసాయ సాగు పెట్టుబ డి కోసం రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలని,రేపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్ణయించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వేదికగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం స్వయంగా బటన్ నొక్కి ఈ పథకాన్ని ప్రారంభించను న్నారు.ఈ నిధుల విడుదలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్ర ఖజా నాపై భారం పడకుండా, అదే సమయంలో రైతు లకు సకాలంలో సాయం అందేలా ప్రభుత్వం ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే మొత్తం నిధులను ఒకేసారి కాకుండా మూడు విడత ల్లో పంపిణీ చేయాలని నిర్ణయించారు. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే



ఈ నగదు జమ కానుంది. తొలి విడతలో భాగంగా దాదాపు 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఒక ఎకరం వరకు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లోకి ఈ నెల 22న రూ.3,590 కోట్లు చేరనున్నాయి. ఈ విడత పూర్తయిన సరిగ్గా 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేస్తారు. రెండో దశలో సుమారు రూ.2,650 కోట్లను పంపిణీ చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల ఎక్కువ భూమి ఉన్న రైతులకు కూడా ఆర్థిక తోడ్పాటు అందనుందిఇక ఏప్రిల్ నెలాఖరు నాటికి మూడో విడత నిధులను కూడా ఇచ్చేసి, ఈ సీజన్ రైతు భరోసా ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేయనుంది. మొత్తంగా మూడు విడతల్లో కలిపి సుమారు రూ.9,000 కోట్లు రైతుల చేతికి అందనున్నా యి. గతంలో నిధుల విడు దల ఆలస్యమవడంతో రైతులు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునిఈసారి ఎట్టి పరిస్థితులో

నూ ఏప్రిల్ లోపే పంపిణీ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అది కారులను ఆదేశించారు.

ఈ నిర్ణయంతో

రాష్ట్రవ్యాప్తంగా ఉ న్న లక్ష లాది మంది రైతుకుటుంబాల్లో

హర్షాతిరేకాలు

వ్యక్త మవుతున్నాయి.

# బండ్లగూడ జాగిర్లో రెచ్చిపోతున్న వీధి కుక్కలు

**వార్తాపత్రిక గండిపేట్:** బండ్లగూడ జాగిర్ వివిధ డివిజన్లో" వీధి కుక్కల బెడద అనేది ప్రస్తుతం గండిపేట మండలంలో, ముఖ్యంగా బండ్లగూడ జాగీర్ డివిజన్లో మరియు పల్లెటూర్లలో కూడా నిత్యం వార్తల్లో నిలుస్తున్న ఒక ఆందోళనకరమైన సమస్య, లిశనివారం ఉదయం కృష్ణానగర్ కాలనీ, బండ్లగూడ జాగిర్ లో అంతులేని భయం,కుక్కల బెడద అదొక నిశ్శబ్దమైన ఉదయం, కృష్ణానగర్ విధి చివర బయటకు వెళ్లడానికి వీరేష్ అనే వ్యక్తి తన బైక్ పై బ్యాగ్ సర్దుకుని బయలుదేరాడు. కానీ, వాళ్ళ వీధి చివర మలుపు తిరగగానే, ఒక పెద్ద కుక్కలా గుంపు అతన్ని చూసి మొరగడం మొదలుపెట్టాయి పైపైకి రావడంతో. వీరేష్ భయంతో బైకు ఆపి నిలబడిపోయాడు,చుట్టుపక్కల జనం రక్షించేలోపే, ఆ కుక్కలు భయభ్రాంతులకు గురిచేసి అతన్ని కరిచేందుకు ప్రయత్నించాయి. అదృష్టవశాత్తూ స్థానికులు వచ్చి అతన్ని కాపాడారు,నిత్యకృత్యమైన దాడులుఇది కేవలం, ఒక కృష్ణానగర్ కాలనే కాదు., బండ్లగూడ జాగీర్ అంతట ప్రతి గల్లిలోనూ ఇలాంటి దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి. వీధి కుక్కలు మందలు మందలుగా తిరుగుతూ, ఒంటరిగా వెళ్లే పిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడులు చేస్తున్నాయి. ముఖ్యంగా ఆహారం కోసం వెతుకుతూ, తమ పిల్లలు ఉన్న ప్రదేశాల దగ్గరకు ఎవరైనా వస్తే.. ఆ కుక్కలు వెనకాడకుండా దాడికి తెగబడు



తున్నాయి...ఎందుకీ పరిస్థితి అంటేఆహారం దొరక్క పోవడం: చెత్తకుండీల వద్ద మిగిలిపోయిన ఆహారం తగ్గిపోవడం, లేదా జనం భయంతో బయటకు రాకపోవడం వల్ల కుక్కలకు ఆహారం దొరక్క ఆకలితో దాడులు చేస్తున్నాయి.నిర్లక్ష్యం: మున్సిపల్ అధికారులు వాటిని పట్టుకుని, స్టెరిలైజేషన్ చేయడం, రేబీస్ టీకాలు వేయడంలో జాప్యం జరగడం.అత్యాశ-ఆధిపత్యం: కొన్నిసార్లు ఒక ప్రాంతంపై ఆధిపత్యం కోసం కుక్కలు ఒకదానితో ఒకటి పోరాడుతూ, దారిలో వెళ్లేవారిపై దాడులు చేస్తాయి.భయంతో ప్రజలుపిల్లలను బడికి పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. సాయంత్రం వేళల్లో పార్కులకు వెళ్లడం, వాకింగ్‌కి వెళ్లడం తగ్గిపోయింది. "మా వీధిలో నడవాలంటేనే ప్రాణసంకటంగా ఉంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరి పరిష్కారం ఏంటి వీధి కుక్కలకు సకాలంలో టీకాలు వేయాలి.స్టెరిలైజేషన్ వేగవంతం చేయాలి.కుక్కలను హింసించకుండా, వాటికి ప్రత్యామ్నాయంగా ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలి.మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, కుక్కల జనాభాను నియంత్రించాలి.

**బండ్లగూడ జాగిర్ ప్రజలకు ముఖ్యమైన సూచనలు:**

కుక్కల గుంపు కనిపిస్తే భయపడి పరిగెత్తకూడదు. వాటి కళ్లలోకి నేరుగా చూడకుండా, నిదానంగా అక్కడి నుండి వెళ్ళిపోవాలి. చిన్న పిల్లలను ఒంటరిగా బయటకు పంపించకండి,

# గ్యాస్‌పై అపోహలు వద్దు..

## - మాస్ బుకింగ్ చేస్తే బ్లాక్‌లిస్ట్



**కళ్యాణదుర్గం, వార్త పత్రిక ప్రతినిధి అనంతపురం** :గ్యాస్ కొరత ఉందన్న ప్రచారాలు పూర్తిగా నిరాధారమని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ధర్మవరం రోడ్డులో ఉన్న శ్రీ సాయి రామ్ ఇండేన్ సర్వీస్ గ్యాస్ గోదాంను రెవెన్యూ డివిజనల్ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదే సమయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు తమ పరిధిలో ఉన్న గ్యాస్ ఏజెన్సీలను పరిశీలించారు. ఎక్కడా గ్యాస్ కొరత లేదని అధికారులు వెల్లడించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు.గ్యాస్ కొరత వస్తుందనే భయంతో అధికంగా (మాస్ బుకింగ్) సిలిండర్లు బుక్ చేయవద్దని హెచ్చరించారు. అవసరానికి మించి బుకింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి వారిని బ్లాక్‌లిస్ట్‌లో చేర్చుతామని తెలిపారు.ప్రజలు తమ అవసరానికి అనుగుణంగా మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని, అనవసరంగా నిల్వ చేయవద్దని అధికారులు సూచించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

# గోపాల్స్ గో యాత్ర 2026 మిషన్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ప్రారంభిస్తోంది





**వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 21:**స్థానిక దేశీ గోవులను రక్షించడం గ్రామీణ జీవనోపాధిని స్థిరంగా అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తున్న గోపాల్స్ సంస్థ, గో యాత్ర ను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో మార్చి 14 నుండి మార్చి 22, 2026 వరకు నిర్వహిస్తోంది.ఈ యాత్ర యొక్క ప్రధాన లక్ష్యలు అవగాహన కల్పించడం.సహజ వైద్యం, పర్యావరణ పరిరక్షణ, సహజ వ్యవసాయం,సహజ జీవన విధానం ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్లాస్టిక్ రహిత గ్రామాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం గోమయ ఆధారిత ఉత్పత్తుల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం గోపాల్స్ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం గో చేతన ఉద్యమాన్ని బలోపేతం చేయడం మరియు గో గ్రామాలు (గోవుల ఆధారిత గ్రామాలు) అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడం. ఇది పర్యావరణ సమతుల్యత, సాంప్రదాయ జ్ఞానం మరియు గ్రామీణ సాధికారతకు దోహదం చేస్తుంది.ఇందులో భాగంగా మోతీగనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ సార్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ సహజ జీవన విధానం, గో అధరిత వ్యవ సాయం, పర్యావరణ పరిరక్షణ, సహజ వైద్యం అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. శ్రీ జగద్గురు పంచాచార్య వీరశైవ ఆగమ పాఠశాల కిషన్ నగర్ లో వేదం చదివే విద్యార్థులకు శ్రీశ్రీ సంగయ్య గురువు ఆధ్వర్యంలో గోమయ్య భస్మం తయారు చేయు విధానం గురించి నేర్పిస్తూ విరిజ హోమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గోపాల్స్ సంస్థ అధ్యక్షులు శ్రీరామసుబ్రహ్మణ్యం, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు గడ్డల మల్లేష్ తోట శివశంకర్ మరియు శివాజీ యూత్ మోతీగనాపూర్ యువకులు పాల్గొనడం జరిగింది.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బొంగునూరి కిషోర్ రెడ్డి



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 21:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో బొంగునూరి కిషోర్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాగిల్లాపూర్, దుండిగల్, బహదూర్‌పల్లి, బరంపేట్, ఇందిరమ్మ కాలనీ, సాయిబాబా నగర్, అపురూప కాలనీ, షాపూర్ నగర్ ప్రాంతాల్లో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు నిర్వహించిన రంజాన్ వేడుకల్లో బీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు పూర్తి చేసుకుని ప్రేమ, శాంతి, పరస్పర సహకారం, ఐక్యమత్యంతో రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సుభిక్షం నిండాలని భగవంతుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఏఆర్ సాధు యాదవ్, గజేంద్ర నర్సింహా రెడ్డి, బైబడి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "రమదాన్ వేడుకల్లో పోలీసుల సౌహార్ద శుభాకాంక్షలు"



**వార్త పత్రిక భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:**కేసీఆర్ కాలనీ ఈద్గా కార్యక్రమంలో విచ్చేసిన ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పట్టణ పోలీసులు సీఐ నాగరాజు , ఎస్ఐలు రామకృష్ణ , స్వప్న...ఈ పర్వదినాన సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ...రమదాన్ ఇస్లామీయ చంద్రమాన పంచాంగంలో తొమ్మిదవ నెల. పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది "రమదాన్" మాసంలోనే ...రమదాన్ పండుగ కు మరో పేరు "ఈద్ ఉల్ ఫిత్ర". ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..... దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రమదాన్" మాసం అని తెలిపారు.. అనంతరం అక్కడికి వచ్చిన చిన్నపిల్లలతో కలిసి ఫోటోలు దిగి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు....

# మార్చి 22 మహబూబ బాద్ తుడుందెబ్బ జిల్లా కమిటీ ఎన్నికను విజయవంతం చేయండి

## - తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ పిలుపు





**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిస్తోందిదానిలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది లంబాడీలు ఎస్టీలు కాదు అనే డిమాండ్ పట్ల ఈ రాజకీయ పార్టీలు కూడా ఆదివాసీల పక్షాన నిలిచే పరిస్థితి లేదని అదేవిధంగా బయట సమాజం కూడా ఆదివాసీల పక్షాన నిలిచే పరిస్థితులు లేని క్రమంలో బలమైన ఉద్యమ కార్య చరణ ఆదివాసి భూభాగంలో ఆదివాసీల బలమైన పోరాట కార్యాచరణ నిర్మించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు రాష్ట్ర కమిటీ చేపడుతుంది. దీనితోపాటు అనుబంధ సంఘాలైన ఆదివాసి విద్యార్థి సంఘం ఆదివాసి మహిళా సంఘం ఎన్నిక కూడా ఉంటుందిఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడుం దెబ్బ జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్ధ బోయిన లక్ష్మీనారాయణ, పొడెం బాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తి రాజు కార్యదర్శి లు పడిగ నాగేష్ దారబోయిన రమేష్ గొగ్గల కోటయ్యలు హాజరు అవుతారు డా.మైపతి.అరుణ్ కుమార్తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ

# పిల్లల గదిలో ఏసీ ఉష్ణోగ్రత ఎంత ఉండాలో తెలుసా

ఈ రోజుల్లో చాలా ఇళ్లలో పిల్లలు కూడా ఏసీ గదుల్లోనే నిద్రపోతున్నారు. అయితే ఏసీని సరిగ్గా వాడకపోతే, అది పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే తల్లిదండ్రులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.

పిల్లల గదిలో ఉష్ణోగ్రత 23మధ్య ఉండటం మంచిది. చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉంటే జలుబు, దగ్గు, అలర్జీ సమస్యలు రావచ్చు. గాలి నేరుగా తగలకుండా చూడండి. ఏసీ గాలి పిల్లలపై నేరుగా పడకూడదు. ఇది చర్మం, శ్వాసకు ఇబ్బందులు కలిగించవచ్చు.సరైన దుస్తులు అవసరంపిల్లలకు తేలికైన, సౌకర్యవంతమైన బట్టలు వేయాలి. శరీరం పూర్తిగా కప్పేలా ఉండాలి. ఎప్పుడూ ఏసీ ఆన్‌లో ఉంచొద్దు. 3--4 గంటలకొకసారి ఏసీ ఆపడం మంచిది. కొంతసేపు గదిలో సహజ గాలి రావడం అవసరం. ఆస్తమా ఉన్నవారు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు, చర్మ అలర్జీలు ఉన్నవారు, జ్వరం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఈ పరిస్థితుల్లో ఉన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి.

పిల్లలు ఏసీ గదిలో నిద్రపోవడం తప్పు కాదు. కానీ సరైన ఉష్ణోగ్రత, గాలి దిశ, దుస్తులు వంటి విషయాలు జాగ్రత్తగా చూసుకుంటేనే వారు ఆరోగ్యంగా ఉంటారు. చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద సమస్యలను నివారించవచ్చు.



# ఘనంగా ఎద్దుల బండి గిరుక ల పోటీలు



**వార్త పత్రిక / ఉట్నూర్ మండలం :**ఉట్నూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నర్వహించిన ఎద్దుల బండి గిర్రుక పోటీలను గ్రామ సర్పంచ్.అర్.నర్సిములు ప్రారంభించారు.మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి భారీగా రైతులు తరలి వచ్చారు. భాగంగా ఈరోజు గెలిచిన రైతులు 1)మొదటి బహుమతి: ముత్యానందు ప్రైజ్ మని రూ.10000

2)రెండవ బహుమతి:సంటి రవికుమార్ ప్రైజ్ మని.రూ. 5000

3)మూడవ బహుమతి: కే.అనిల్ ప్రైజ్ మని రూ.3000 వీరు గెలిచారు.ఈ ప్రైజ్ మని ఇచ్చిన దాతలు.సర్పంచ్.అర్.నర్సిములు వార్డు మెంబర్.టి.రామంజనేయులు,గుడిగండ్ల శివ అందజేశారు. ఈ కార్యక్రమానికి వార్డు మెంబర్లు, వివిధ గ్రామల రైతులు ప్రజలు,గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి భౌతిక దేహానికి నివాళులర్పించిన మంత్రి సవిత



**వార్తా పత్రిక, ప్రతినిధి కళ్యాణదుర్గం :**టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు నేడు ఆయన తుది శ్వాస విడిచారు . కళ్యాణదుర్గంలోని యర్రంపల్లి గ్రామానికి చేరుకొని హనుమంతరాయ చౌదరి భౌతిక దేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు శ్రీమతి సవిత . రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునితమ్మ శిశీగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి .ఆయన మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు.. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## 23న ఎద్దులదొడ్డి లో వీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలు



**తుగ్గలి మార్చి 21 (వార్త పత్రిక):-**తుగ్గలి మండల పరిధిలోని ఎద్దుల దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలు 23వ తేదీ సోమవారం రోజున నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వాహకులు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కాళికామాత భద్రకాళి వీరభద్ర స్వామి కళ్యాణ రథోత్సవ వేడుకలను భక్తాదులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు తెలిపారు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో దత్తాతులతో కలిసి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## చెన్నంపల్లి లో ముస్తాబ్ అవుతున్న సీతారాముల దేవాలయం

**– 27న సీతారాముల కల్యాణోత్సవము**



**తుగ్గలి మార్చి 21 (వార్త పత్రిక):-**తుగ్గలి మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో 27న సీతారాముల కళ్యాణం సందర్భంగా శ్రీరామనవమి పండుగను నిర్వహించేందుకు గ్రామ ప్రజలు నిర్వాహకులు సన్నాహాలు ఏర్పాట్లు చేశారు, చెన్నంపల్లి గ్రామంలోని రామాలయము ఆంజనేయస్వామి ఆలయ వద్ద సీత రాముల కళ్యాణం మహోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ముస్తాబు చేశారు, తాత్కాలిక పందిళ్లు వేయడం, దేవాలయాలకు రంగులు, వేసి వెల్లలు వేయడం, పూజా సామాగ్రిని అలంకరించడం వంటి పనులు
పూర్తి చేశామని చెన్నంపల్లి గ్రామ ప్రజలు నిర్వాహకులు తెలిపారు ఈ మేరకు దేవాలయాల వద్ద కళ్యాణం ఉత్సవ సందడి నెలకొంది

## రాంపురం కొట్టాలలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**తుగ్గలి మార్చి 21 (వార్తాపత్రిక):-**తుగ్గలి మండలం పరిధిలోనే రాంపురం కొట్టాలలో శనివారము భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే రాంపురం కొట్టాల నుండి ఈద్గాకు ప్రార్థనలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లారు. ఈద్గాలో రంజాన్ వేడుకల గురించి మత పెద్దలు వివరించారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాసం, నమాజ్, దానధర్మాలు పాటించడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి పొందవచ్చని వారు తెలిపారు. అల్లాహ్ కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం మనుషుల మధ్య ప్రేమ, దయ, సహనం పెంపొందించే పవిత్ర కాలమని మత పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమల్, సయ్యద్ చిన్న, అసేన్ వలి, కాసిం వలి, సయ్యద్ హుస్సేన్, గ్రామం ముస్లిం సోదరులు

# ఉప్పరపల్లిలో వెల్లివిరిసిన మత సామరస్యం గంగాజమున తహజీబ్‌కు అద్దం పట్టిన 'దావతే ఇఫ్తార్'

**– సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు**

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్**





**వార్త ప్రతిక:-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల ప్రజలు మత సామరస్యానికి నిలయంగా, గంగా-జమున తహజీబ్‌కు ప్రతీకగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో 'దావతే ఇఫ్తార్' వేడుక కన్నుల పండువగా జరిగింది. సమ్మి గౌడ్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక సమ్మేళనంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులకు స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించి తన ఉదారతను. చాటుకున్నారు. అల్లాహ్ కృప. ప్రజా ప్రతినిధుల చొరవ ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ముఖ్యంగా స్థానిక కాంగ్రెస్ వార్డు ప్రతినిధులు తండ సంపత్ గౌడ్, పలుస పద్మా వెంకన్న గౌడ్, కంచ రాజు కుమార్, బోనగిరి జ్యోతి, జనిగల అనిల్, యూత్ ఉపాధ్యక్షులు పలుస రాకేష్ గౌడ్, షబ్బీర్ కోరిక మేరకు, వారిపై ఉన్న ప్రేమ,గౌరవంతో ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పవిత్రమైన కార్యం నిర్వహించే భాగ్యం కలగడం కేవలం ఆ అల్లాహ్ కృప వల్లే సాధ్యమైంది" అని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణకు, త్యాగానికి మరియు సోదరభావానికి ప్రతీక అని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఉప్పరపల్లిలో ఈ రకమైన ఐక్యత చూడటం గర్వకారణంగా ఉందని, భవిష్యత్తులోనూ అందరం కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ఇటువంటి సామాజిక కార్యక్రమాలకు, పేద ప్రజల సేవకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో ముస్లిం కుల పెద్దలు మహమ్మద్ అమిరుద్దీన్, మహమ్మద్ పర్వేజ్ ఆలం (మొల్సబ్) ,మహమ్మద్ షబ్బీర్, రియాజ్, అజ్మాత్, గోర్మియా, అల్లవుద్దీన్, ఆజ్మీ యా, రహీంపాషా, సలీం పాషా, యాకుబ్, సర్వల్, రజాక్, గౌస్, నజీర్, సలీం పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు మరియు వార్డు ప్రతినిధులు: గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీతా కుమార స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, పలుస వెంకన్న, నలకుర్తి ఉప్పలయ్య, పందిరి రాజు, పబ్బతి సారంగం, తండా శ్రీనివాస్, పలుస సంపత్, కోమాకుల రమేష్, బోనగిరి వీరయ్య, టేకుల మల్లారెడ్డి, అడపా రమేష్, ఎటు రోజు పరిపూర్ణ చారి, వత్సల సాంబయ్య, ఎసల్ల రాజు, జీజుల సందీప్, భోనగిరి రమేష్, గుండా కార్తీక్, పలుస రాకేష్, గై వెంకన్న, శాగంటి రాములు, శాగంటి శ్రీనివాస్, ఎసల్ల సత్యం, తండా వెంకటేశ్వర్లు, బండారు అనిల్, మంద విక్రమ్, కంది సుధాకర్, పోలపాక ఉప్పలయ్య, రాజబోయిన యాదగిరి, కంచ కట్టయ్య, రవిచంద్ర, ఆవుల బాబు, ముదురుకోల రమేష్, పోల్దాసు సూరయ్య, బండారు వేణు, ముదురుకోల సంతోష్, పలుస నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు మన సాంప్రదాయానికి పత్రికలు

**– సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు**





**వార్త పత్రిక, రాజేంద్రనగర్, మార్చి 21 :** పండుగలు మన సాంప్రదాయాలకు ప్రతీకలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు నివాస ప్రాంతాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, సిపిఐ కార్యకర్తలు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్, రవి నాయక్, శంకర్, మైనార్టీ సోదరులు, జుబేదమహమ్మద్, ఇంతియాజ్, ఉమర్ జాయిన్, ఎండి మక్బుల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ముస్లిం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ సోదరులకు ఎంతో పవిత్రమైన పండుగ ఉపవాస దీక్షలతో కూడినటువంటి పండుగ రంజాన్ పండుగని ఎంతో పవిత్రంగా మైనార్టీ సోదరులు ఈ పండుగను జరుపుకుంటారని మంచర్ల మోహన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొనమల్ల శ్రీనివాస్, గుంటి చరణ్, రాచమల్ల జయసింహ, రమేష్, రాజేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాలమాకుల మైసమ్మ చెరువు అలుగు భాగం కబ్జాపై స్పందించిన అధికారులు

**– ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని జెసిబి తో కూల్చివేత**

**– ప్రభుత్వ భూముల జోలికొస్తే చర్యలు తప్పవు**

**వార్త పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 21 :** మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో మైసమ్మ చెరువు అలుగు ప్రాంతం కబ్జాకు గురి కావడం పత్రికలో ప్రచురితం కావడంతో వెంటనే స్పందించిన అధికారులు ఆక్రమణ గురైన ప్రాంతాన్ని జెసిబి సహాయంతో తొలగించారు. వివరాల్లోకెళ్తే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో సర్వేనెంబర్ 115 నుండి 112 వరకు ప్రైవేటు వ్యక్తుల 5 ఎకరాల మూడు గంటలకు పొలం ఉందని, అయితే ఈ పొలానికి ఆనుకొని ఉన్న మైసమ్మ చెరువు కింది భాగంలో దాదాపు ఎకరా ప్రభుత్వ భూమిని ఇటీవల ప్రవేట్ వ్యక్తులు గ్రామపంచాయతీ సర్పంచ్ అండదండలతో తన



పొలంలోకి అక్రమంగా స్వాధీనం చేసుకొని దర్జాగా చుట్టూ భారీ ప్రహరీ నిర్మాణం చేయడం తో పాటు అక్కడ ఉన్న ఈత వనాన్ని సైతం ధ్వంశం చేయడం తో ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అదేవిధంగా జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరిగిందని ఈ విషయంపై అధికారులు చూసి చూడనట్లుగా వదిలివేయడంతో గత రెండు రోజుల క్రితం వార్తాపత్రికలో ప్రచురితం కావడంతో ఈ కథనంపై స్పందించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని ఆక్రమించిన స్థలాన్ని శనివారం జెసిబి సహాయంతో ప్రహరీ గోడను కూల్చివేసి ప్రభుత్వ స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు జరిగిన ఎలాంటి ఆక్రమణలకు పాల్పడినా గ్రామ పంచాయతీకి గ్రామపంచాయతీ సర్పంచ్ కి తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

# పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు గా నిలవాలి

**– మాజీ ఎంపీపీ దుద్యాల జయమ్మ శ్రీనివాస్**

**వార్తా పత్రిక, రాజేంద్రనగర్, మార్చి 21 :** పండుగలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలవాలని శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ దుద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్పర గ్రామంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ఈదిగా దగ్గరికి వెళ్లి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు మతసామరస్యానికి ప్రతికలుగా నిలవాలన్నారు. పండగల పరమార్థం ఆధ్యాత్మిక భావం పెంపొందించడమే అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్, డిప్యూటీ సర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డు సభ్యులు నల్లోల్ల అశోక్, దిద్యాల నరేష్ కుమార్, దిద్యాల రాజు, ఫాక్స్ సభ్యుడు గౌతమ్, గ్రామ ఉపాధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు బాలయ్య యాదవ్, కుమార్ యాదవ్, అరవింద్,



ప్రకాష్, సాయిబాబా, శేఖర్, ప్రవీణ్, లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీలో తీరిన నీటి కష్టాలు

**– చైర్‌పర్సన్ మరియు కౌన్సిలర్ల చొరవతో యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ పనులు పూర్తి**



వార్త ప్రతిక :-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 3వ మరియు 4వ వార్డుల ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇటీవల మున్సిపాలిటీలో కొత్తగా చేపట్టిన సైడ్ డ్రైనేజీ (కాలువల) నిర్మాణ పనుల కారణంగా పాత తాగునీటి పైప్‌లైన్లు ధ్వంసమయ్యాయి. దీనివల్ల గత కొన్ని రోజులుగా ఈ రెండు వార్డుల్లో తీవ్ర నీటి కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.అధికారుల సత్వర స్పందన?ఈ సమస్యను గుర్తించిన 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న చైర్‌పర్సన్, సానుకూలంగా స్పందించి అమృత్ జెల్ పైప్‌లైన్ పథకం కింద.యుద్ధప్రాతిపదికన నిధులను మంజూరు చేయించి, నూతన పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అహర్నిశలు శ్రమించిన ప్రజాప్రతినిధులుపైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి కావడంలో 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము కీలక పాత్ర పోషించారు ప్రజలకు నీటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఆయన రేయింబవళ్లు, అపరాత్రి అని కూడా చూడకుండా క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించారు.ఈ క్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ పానగతు రాములు కూడా పూర్తిస్థాయిలో.సహకరించి.పనులు వేగవంతం కావడానికి తోడ్పడ్డారు.హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు.?ప్రస్తుతం పైప్‌లైన్ పనులు పూర్తయి, నీటి సరఫరా పునరుద్ధరించబడటంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు.మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము 3వ వార్డు కౌన్సిలర్ పానగతు రాములు మున్సిపల్ కమిషనర్ మరియు మిషన్ భగీరథ సిబ్బందికి.?స్థానిక ప్రజలు మరియు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ఇంత త్వరగా సమస్య పరిష్కారమైందని వారు కొనియాడారు.

# ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత

**– బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**
**శ్రీ శివ సీత రామాంజనేయ స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన రవీందర్ యాదవ్**




వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 21:కేశంపేట మండలకేంద్రంలోని శ్రీ శివ సీత రామాంజనేయ స్వామి దేవాలయ నూతన ధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి ఆదేశానుసారం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ రూ.50,116 విరాళం అందజేశారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే అంజయ్య యాదవ్ మార్గదర్శకత్వంలో, రవీందర్ యాదవ్ గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నారు.
ఈ కార్యక్రమంలో కేశంపేట వార్డ్ సభ్యులు మంచి కృష్ణయ్య, గంజాయి దశరథ, సతీష్, తలసాని ప్రవీణ్ రెడ్డి, భోగ శీను, మంగలి మహేష్, నాగేష్, పులిమామిడి నగేష్, లిక్కి విజయ్, బైకన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వేషాన్ని వీడి ప్రేమతో మెలుగుదాం..టేకులపల్లి మండలంలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు,ఆత్మీయ అలింగనాలతో శుభాకాంక్షలు




వార్తాపత్రిక:టేకులపల్లి,మార్చి 21 :భక్తి,క్రమశిక్షణ,త్యాగ నిరతికి ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను టేకులపల్లి మండలంలో ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరుపుకున్నారు.నెల రోజుల పాటు సాగిన కఠిన ఉపవాస దీక్షల (రోజా) అనంతరం,పండుగ రోజు ఉదయాన్నే టేకులపల్లి,బేతంపూడి దర్గాలు మరియు మండల వ్యాప్తంగా ఉన్న వివిధ మసీదులలో వేలాది మంది ముస్లింలు సామూహిక ప్రత్యేక నమాజ్ నిర్వహించారు.ఈ ఏడాది రంజాన్ వేడుకలు ఒక సామాజిక ఉత్సవంగా నిలిచాయి.తెల్లని సాంప్రదాయ దుస్తులు ధరించిన అబాలగోపాలం నమాజ్ కోసం తరలివచ్చారు.ప్రార్థనల అనంతరం మత పెద్దలు రంజాన్ మాసం విశిష్టతను,ఖురాన్ అవతరణ నేపథ్యాన్ని వివరించారు.ఈ పండుగ మనకు బోధించే ప్రేమ,దయ,సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని,అలాగే లోక కల్యాణం కోసం,దేశ శాంతి సౌభాగ్యాల కోసం ప్రార్థించారు.నమాజ్ ముగిసిన వెంటనే ముస్లిం సోదరులు ఒకరినొకరు'ఈద్ ముబారక్' తెలుపుకుంటూ ఆత్మీయంగా అలింగనం చేసుకున్నారు.ఇది వారిలో ఉన్న సోదరభావాన్ని,ఐక్యతను చాటిచెప్పింది.రంజాన్ పండుగలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న'జకాత్'(దానధర్మాలు) ఆచారాన్ని పాటిస్తూ,పేదవారికి ఆహారం,వస్త్రాలు పంపిణీ చేశారు.ఆకలి బాధను తెలుసుకుని, ఇతరులకు సహాయపడాలనే పండుగ ముఖ్య ఉద్దేశ్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అలాగే,ప్రతి ఇంట ఘనంగా తయారు చేసిన'షీర్ ఖుర్మా'(సేమియా పాయసం)మరియు ఇతర తీపి పదార్థాలను స్నేహితులు, బంధువులు,మరియు ఇతర మతస్థులకు పంపిణీ చేశారు.ఈ విందులో హిందూ సోదరులు కూడా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగను జరుపుకోవడం మండలంలో మత సామరస్యానికి అద్దం పట్టింది.పండుగ సందర్భంగా టేకులపల్లి మరియు బేతంపూడి చారిత్రక దర్గాలలో భారీ సామూహిక ప్రార్థనల కోసం కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు బృందాలు కూడా మోహరి ంచాయి .
మండలానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు,అధికారులు కూడా దర్గాలను సందర్శించి
ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# టీజీ ,వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి



తుగ్గలి మార్చి 21 (వార్త పత్రిక):-పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి బిజెపి పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు ప్రముఖ నాయకులు టీజీ వెంకటేష్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి పత్తికొండ నియోజకవర్గం బిజెపి పార్టీ అభివృద్ధి గురించి పలు విషయాలు మాట్లాడినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలిపారు దానికి సానుకూలంగా టీజీ వెంకటేష్ స్పందించారని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు సునీల్ రెడ్డి అనిల్ రెడ్డి మహీంద్రా రెడ్డి బెస్త రమేష్ మాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆయుర్వేద మూలికలు.. ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..

ఈ రోజుల్లో చాలా మంది మహిళలు పని ఒత్తిడి, అసమయ జీవనశైలి, మానసిక భారం వల్ల ఒత్తిడి, మానసిక స్థితిలో మార్పులు, నిద్ర సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. జీవనశైలి ముఖ్యమైన పాత్ర పోషించినప్పటికీ, ఆయుర్వేదం ప్రకారం కొన్ని ఔషధ మొక్కలు శరీరం రోజువారీ ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. మహిళల జీవితంలో వివిధ దశలలో వారి ఆరోగ్యానికి తోడ్పడటానికి అనేక మూలికలను ఆయుర్వేదంలో చాలా కాలంగా ఉపయోగిస్తున్నారని, కొన్ని ప్రత్యేక మూలికలు మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత, స్ట్రెస్, ఆందోళన, నిద్ర సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయని, వీటిని వీటిని దినచర్యలో జాగ్రత్తగా చేర్చుకోవడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. మహిళల ఆరోగ్యానికి ఉపయోగపడే ముఖ్యమైన మూలికల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.అశ్వగంధ, శతావరి..అశ్వగంధను అడాప్టోజెనిక్ మూలికగా పరిగణిస్తారు. దీనిని ఆయుర్వేదంలో రసాయనంగా పరిగణిస్తారు. శరీర పునరుజ్జీవనం కోసం, జీవశక్తికి దీనిని ఉపయోగిస్తారు. అశ్వగంధను ఉపయోగించడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దీనిని ఉపయోగించడం



వల్ల కార్టిసాల్ తగ్గుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయి. నాడీ వ్యవస్థ అతిగా ఉత్తేజితం కాకుండా నివారిస్తుంది. థైరాయిడ్, అడ్రినల్ గ్రంథుల పనితీరుకు మద్దతు ఇస్తుంది. మొత్తం బలం, జీవశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని హెర్బల్ టీ రూపంలో తీసుకోవచ్చు. అలాగే మహిళల ఆరోగ్య విషయానికి వస్తే ఆయుర్వేదంలో శతావరికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఆయుర్వేదంలో దీనిని హెర్బ్స్ క్వీన్ అని పిలుస్తారు. రాజూరా, ఇన్ఫర్టిలిటీ, మెనోపాజ్ సమస్యలతో బాధపడుతున్న మహిళలకు శతావరి సహాయకరంగా ఉంటుంది. అంతేకాకుండా హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో, అండాశయాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, నెలసరి సక్రమంగా ఉండేలా చేయడంలో,రామీ లక్షణాలను తగ్గించడంలో, గర్భధారణ తర్వాత పాల ఉత్పత్తి పెంచడంలో కూడా శతావరి ఎంతగానో సహాయపడుతుంది. దీనిని టీ రూపంలో లేదా లేహ్యం రూపంలో కూడా తీసుకోవచ్చు.తులసి..మహిళల ఆరోగ్యానికి, ముఖ్యంగా ఒత్తిడి, భావోద్వేగ సమతుల్యత విషయంలో తులసి ఎంతో సహాయపడుతుంది. తులసిని తీసుకోవడం వల్ల స్ట్రెస్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయి. కార్టిసాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. సెరోటోనిన్, డోపమైన్ వంటి హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. మూడ్ స్వింగ్స్, చిరాకు తగ్గుతుంది. నిద్ర మెరుగుపడుతుంది. అన్ని వయసుల మహిళలకు తులసి ఉపయోగకరంగా ఉంటుంది. ఈ మూలికలు అన్ని వయసుల మహిళలకు ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ వీటిని తీసుకునే ముందు నిపుణుడిని సంప్రదించడం మంచిది. మూలికలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ ఆధారపడి ఉంటుంది.

# 23న టేకులపల్లి,గోల్యతండా సంత బహిరంగ వేలం



వార్తాపత్రిక:టేకులపల్లి,మార్చి21 :మండల పరిధిలోని టేకులపల్లి మరియు గోల్యతండా గ్రామ పంచాయతీల ఉమ్మడి వారపు సంత నిర్వహణ కోసం ఈనెల 23వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు సర్పంచ్‌లు బోడ బాలు నాయక్,లకావత్ నాకా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఒక సంవత్సరం కాలపరిమితికి గాను నిర్వహించే ఈ వేలం పాట గత సంవత్సరం టేకులపల్లి గ్రామపంచాయతీ లో జరగగా ఈ సారి సోమవారం ఉదయం 10 గంటలకు గోల్యతండా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతుందని వారు పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం వేదిక మార్పు ఉంటుంది.వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వేలం దారులు ?50,000/-(యాభై వేల రూపాయలు)ముందస్తు డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేలం నిర్వహించబడుతుందని,వేలం దారులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# ఈ సీజన్‌లో చాలా మందికి వచ్చే గొంతు పొడిబారే సమస్య.. ఎందుకు వస్తుంది.. ఏం చేయాలి..

శీతాకాలం ముగిసి ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభమైనప్పుడు, చాలా మందిలో ఒక సాధారణ సమస్య కనిపిస్తుంది. చాలా మందికి ఉదయం లేవగానే గొంతు ఎండిపోయినట్టు, గరుకుగా లేదా గొంతు బిగుసుకున్నట్టు అనిపిస్తుంది. వసంత కాలం పూలతో అందంగా ఉన్నప్పటికీ, అదే సమయంలో గాలిలో పుప్పొడి స్థాయిలు పెరుగుతాయి, వాతావరణ మార్పులు వేగంగా జరుగుతాయి. ఈ మార్పులు శ్వాసకోశ మార్గానికి చికాకును కలిగించి గొంతు అసౌకర్యానికి కారణమవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అలర్జీ సంబంధిత శ్వాస సమస్యలతో బాధపడుతున్నారు. భారతదేశంలో వసంత కాలంలో చెట్లు, గడ్డి నుంచి వచ్చే పొలెన్, ధూళి, కాలుష్యం, తేమ మార్పులన్ని కూడా గొంతు, శ్వాసనాళాలపై ప్రభావం చూపుతాయి.కారణాలు ఇవే..
అలాగే వసంతకాలంలో గొంతు ఎండిపోయినట్టు, పొడిగా అనిపించడానికి అనేక కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. వసంత కాలంలో మొక్కలు పెద్ద మొత్తంలో పుప్పొడిని విడుదల చేస్తాయి. ఈ చిన్న కణాలు శ్వాసలోకి వెళ్లినప్పుడు శరీరం హిస్టమిన్స్ ను విడుదల చేస్తుంది. దీంతో ముక్కు, గొంతులో వాపు వస్తుంది. దీని వల్ల గొంతు ఎండిపోవడం, దురద, దగ్గు, గొంతు గరుకుగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. గొంతులో చికాకుకు మరో సాధారణ కారణం పోస్ట్-నాసల్ డ్రిప్. ఈ పరిస్థితిలో మ్యూకస్ గొంతు వెనుక భాగంలో చేరుతుంది. ఇది నిరంతరం గొంతులోకి జారుతుంది. దీంతో నిరంతరం చికాకు, దగ్గు, గొంతు సవరించడం, గొంతు గరగర వంటి లక్షణాలు ప్రేరేపించబడతాయి. అలాగే వసంత కాలంలో ఉష్ణోగ్రతలు మారుతుంటాయి. పొడి గాలులు, ధూళి పెరుగుతాయి. కాలుష్యం ఎక్కువ అవుతుంది. ఇవి గొంతు ఎండిపోవడానికి కారణమవుతాయి. వీటితో పాటు ఇండోర్ వాతావరణాలు కూడా ఈ సమస్యకు దోహదం చేస్తాయి. ాజ గదుల్లో తేమ తగ్గిపోవడం వల్ల గొంతు, ముక్కు ఎండిపోతాయి. ఇంట్లోని పొడి గాలి శ్వాసకోశ మార్గానికి చికాకును కలిగించి అలెర్జీలు ఉన్న వారిలో లక్షణాలు మరింత తీవ్రతరం అవుతాయి.ఇలా చేయండి..పొడిగొంతు సమస్యతో బాధపడే వారికి ఉపశమనం కలిగించే కొన్ని సులభమైన నివారణలను కూడా వైద్యులు సూచిస్తున్నారు. రోజంతా ఎక్కువ నీరు తాగాలి. నీరు తాగడం వల్ల గొంతు తడిగా ఉండి శ్లేష్మం పలుచన అవ్వడానికి సహాయపడుతుంది. వేడి ద్రవాలు కూడా ఉపశమనాన్ని కలిగిస్తాయి. హెర్బల్ టీ, సూప్, తేనె కలిపిన గోరువెచ్చని నీరు వంటి ద్రవాలు చికాకును తగ్గిస్తాయి. ఇవి గొంతును సాంత్వనపరుస్తాయి. అలాగే ఉప్పునీటితో గార్గిల్ చేయడం కూడా మంచి ఫలితాన్ని ఇస్తుంది. ఇలా చేయడం వల్ల గొంతులో వాపుతో పాటు చికాకు కూడా తగ్గుతుంది. వీటితో పాటు హ్యూమిడిఫైయర్ వాడడం అలవాటు చేసుకోవాలి. దీనిని వాడడం వల్ల గదిలో తేమ పెరుగుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. ఇవే కాకుండా అలర్జీ కారకాలకు గురి కావడాన్ని కూడా తగ్గించుకోవాలి. పుప్పొడి ఎక్కువగా ఉన్న రోజుల్లో కిటికీలు మూసి ఉంచుకోవాలి. బయట నుంచి వచ్చాక స్నానం చేయాలి. అవసరమైతే ఎయిర్ ప్యూరిఫైయర్ ను వాడాలి. అలాగే చికాకు కలిగించే వాటిని నివారించాలి. పొగ త్రాగడం, ఎక్కువగా కాఫీ తాగడం



మానుకోవాలి.2 వారాలకు మించితే..
అలెర్జీ లేదా సీజనల్ పొడిదనం వల్ల వచ్చే గొంతు సమస్యలు కొన్ని రోజుల్లో లేదా వారాల్లో తగ్గిపోతాయి. అయితే లక్షణాలు తగ్గకుండా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

# రోజురోజుకూ పెరుగుతున్న గ్యాస్ కష్టాలు ఏజెన్సీల వద్ద జనం బారులు



**ఆదిలాబాద్ జిల్లా :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వంట గ్యాస్ వినియోగదారులకు తిప్పలు తప్పటం లేదు. గ్యాసు కొరత లేదని అధికారులు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గ్యాస్ డెలివరీ కోసం ఏజెన్సీ వద్ద వినియోగదారులు బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల నో స్టాక్ అంటూ బోర్డులు పెడుతుండటంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్న కస్టమర్లు : గ్యాస్ కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో వంట గ్యాస్ కొరత తీవ్ర రూపం దాలుస్తోంది. పలుచోట్ల ఖాళీ సిలిండర్లతో వినియోగదారులు క్యూలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. బుక్ చేసుకొన్న మూడు, నాలుగు రోజులకు కూడా గ్యాస్ సిలిండర్ డెలివరీ కాకపోవడంతో వినియోగదారులు ఏజెన్సీల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఉదయం నుంచి గ్యాస్ కోసం పడిగాపులు కాస్తున్నా, సరిపడే గ్యాసు లేక చాలా మంది ఉట్టి చేతులతో వెనుదిరుగుతున్నారు. స్టాక్ ఆలస్యమైనందు వల్లే ఇబ్బందులు : ఆదిలాబాద్‌లో ఉన్న 3 ఏజెన్సీల్లో ఒకటి మినహాయిస్తే మిగిలిన రెండు ఏజెన్సీలకు వచ్చే గ్యాసు వివరాలేవీ వెల్లడి కావటం లేదు. నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. ఫోన్లలో డెలివరీ అయినట్లు సందేశం వచ్చిందని ఏజెన్సీని సంప్రదిస్తే వారు చెప్పే సమాధానంతో ప్రజలు అయోమయంలో పడుతున్నారు. ఏజెన్సీ నిర్వాహకులు వాటిని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయితే నిర్వాహకుల నుంచి మాత్రం భిన్నమైన స్వరం వినిపిస్తోంది. స్టాక్ ఆలస్యమైనందున కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని, స్టాక్ వస్తే అందరికీ గ్యాస్ సర్దుబాటు చేస్తామని వారు చెబుతున్నారు. గృహ వినియోగానికి సంబంధించిన వంట గ్యాసును కొంతమంది ఏజెన్సీ నిర్వాహకులు బ్లాక్‌లో అమ్ముకుంటున్నారన్న వాదన కస్టమర్లలో బలంగా వినిపిస్తోంది. అధికారులు దీనిపై దృష్టి సారించి, సామాన్యులకు మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు. "గ్యాస్ డెలివరీ ఇచ్చినట్లుగా మాకు మెసేజ్?లు వస్తున్నాయి. కానీ గ్యాస్ పంపిణీ మాత్రం ఇంకా చేయలేదు. ఇక్కడకు వచ్చి అడిగితే అందరికీ అవే మేసేజ్?లు వస్తున్నాయి. లైన్?లో నిలబడు అని చెబుతున్నారు. డెలివరీ చేసినప్పుడు లైన్‌లో మేమెందుకు నిలబడాలి. మేము ప్రైవేట్ జాబులు చేసుకుని బతుకున్నాం. ఉద్యోగాలకు వెళ్లకుండా ఇలా రోజూ లైనలో నిలబడమంటారా సిబ్బంది మాతో ర్యాష్?గా మాట్లాడుతున్నారు. ప్రతి ఒక్కరికీ ఉన్న సమస్య ఏంటంటే సమయం వృథా అవుతుంది. డోర్ డెలివరీ చేయాల్సిన కంపెనీలు అలా చేయడం లేదు. ప్రతి ఉదయం ఐదు గంటల నుంచి సిలిండర్లను ఇక్కడ పెట్టుకుని నిలబడుతున్నాం. స్కూళ్లకు వెళ్లాల్సిన పిల్లలకు, పనులకు వెళ్లాల్సిన పెద్దలకు ఇబ్బంది కలుగుతోంది. గ్యాస్ నిర్వాహకులు, ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం."- స్థానికులుఇంకా ఎన్ని రోజులు వేచి చూడాలి : నాకు గ్యాస్ రాకుండానే డెలివరీ అయినట్లుగా సెల్?ఫోన్?లో మెసేజ్ వచ్చింది. ఇదే విషయం గ్యాస్? ఏజెన్సీ వారిని అడిగితే దానికి సాంకేతిక సమస్య ఉంది అని చెబుతున్నారు. మరో మార్గం లేక కట్టెల పొయ్యిపై వండుకుని తింటున్నాం. మేం పనులు చేసుకుంటూ బతికే వారం. గ్యాస్‌కోసం మూడు రోజుల నుంచి లైన్లో ఉంటూనే ఉన్నాం. ఇలా ఎన్ని రోజులు నిలబడి ఉండాలి. అధికారులు చొరవ చూపాలని కోరుతున్నా' అని మరో వ్యక్తి రావడంలో జాప్యం అవ్వడం వల్ల పంపిణీ కొంత ఆలస్యమవుతుంది. సిలిండర్లు లేవు అనే వార్తలను ఎవరూ నమ్మొద్దు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలు అవాస్తవం. జిల్లా యంత్రాంగం కూడా అదే విషయాన్ని అందరికీ చెబుతున్నారు. ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దని సూచిస్తున్నాం. - గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది

# బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల్లారా ఖబర్దార్



## దళితుల జోలికొస్తే బిడ్డ రాజకీయంగా సమాధి చేస్తాం దళిత సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కుత్బుల్లాపూర్

**కుత్బుల్లాపూర్ వార్తాపత్రిక:** మార్చ్ 12వ తారీకు నాడు గాం ధీభవన్లో జరిగినటువంటి కొవ్వూరు సత్యనా రాయణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం నియమితులైనటువంటి సందర్భంగా ఆ యొక్క మీటింగ్లో పాల్గొన్నటువంటి బ్రాహ్మణ మంత్రా లలో అర్థాలు చెప్పమని తుంగతుర్తి శాసనస భ్యులు ఐనటువంటి మందుల సామెల్ గారు మాట్లాడినటువంటి మాటలను వక్రీకరించి బిజెపి మతోన్మాదులు తనపై అనుచిత వాక్యాలు చేసి శాసన సభ్యులు ఇంటి పైన దాడి చేసిన వారి పైన తగిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కుత్బుల్లాపూర్ అవిజ జేమ్స్ , భూదాల విజయభాస్కరరావు, ముత్యపాగ నరసింహారావు హనంకొండ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి షాక్



**హైదరాబాద్, మార్చి 21:** బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌పై జరిగిన పోలీసుల దాడి, తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ సీజ్: అసలేం జరిగిందంటే..మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్ పరిధిలో ఉన్న రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌పై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ ఫామ్ హౌస్ డ్రగ్స్ కార్యాకలాపాలకు నిలయంగా మారిందనే పక్కా సమాచారంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. మొయినాబాద్ పోలీసులు ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డ్రగ్స్ పార్టీ నిర్వహించిన సమయంలో ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీకి హాజరైన వారి విలాసవంతమైన వాహనాలను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ ఫామ్‌హౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. భూ వివాదం - రెవెన్యూ అధికారుల నివేదికరోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ నిర్మాణం చుట్టూ అనేక చట్టపరమైన చిక్కులు ఉన్నాయి. అజీజ్‌నగర్‌లోని సర్వే నంబర్ 177/33లో సుమారు 2.20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫామ్‌హౌస్ నిర్మించారు. ఈ భూమిని 2006లో రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ అయినట్లు రికార్డుల్లో ఉంది. అయితే, ప్రభుత్వ 'భూభారతి' రికార్డుల్లో ఈ భూమి జంగయ్య అనే వ్యక్తి పేరు మీద ఉన్నట్లు గుర్తించారు. రిజిస్ట్రేషన్ అక్రమాలు. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని విక్రయించడం లేదా రిజిస్ట్రేషన్ చేయడం చట్టవిరుద్ధం. అసైన్డ్ భూమిపై రిజిస్ట్రేషన్ ఎలా జరిగింది. , దానికి సహకరించిన అధికారులు ఎవరు..? అనే కోణంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. పోలీసుల చర్యలుఈ కేసులో పోలీసులు అత్యంత వేగంగా చర్యలు తీసుకున్నారు. రోహిత్ రెడ్డిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత, నేరుగా ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్, విచారణ చేపట్టనున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న కార్యక్రమాలు, భూ అక్రమాలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులకు పోలీసులు అధికారిక లేఖలు రాశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్ రెడ్డి కీలక పాత్ర. గతంలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆయన ఇప్పుడు వరుసగా చట్టపరమైన ఇబ్బందుల్లో చిక్కుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అక్రమ నిర్మాణాలు, అసైన్డ్ భూముల ఆక్రమణలపై ప్రస్తుత ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోండటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# హైదరాబాద్ చుట్టూ ఐటీ గ్రిడ్ కొడంగల్‌లో మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్



తెలంగాణ ప్రభుత్వం 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌ను రూ.3,24, 234 కోట్లతో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో పారిశ్రామికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పరిశ్రమలు, ఐటీ శాఖకు ప్రాధాన్యమిచ్చింది. పరిశ్రమల శాఖకు మట్న త్తంగా రూ.3,490 కోట్లను, ఐటీ శాఖకు రూ.875 కోట్ల కేటాయింపులు చేసింది. దేశంలోని మొత్తం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లలో(జీసీసీల్లో) సుమారు 20 శాతం హైదరాబాద్‌లోనే ఉన్నాయని బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్కమార్క వెల్లడించారు. 2024-25లో 70కి పైగా కొత్త జీసీసీలు నగరంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ కంపెనీ హైదరాబాద్ నగగరంలో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను నెలకొల్పిందన్నారు. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతానికే ఐటీ పరిమితం కాకుండా.. నగరం చుట్టూ విస్తరించడానికి గ్రిడ్(గ్రోత్ ఇన్ డిస్‌పెర్షన్) విధానాన్ని ప్రోత్సహిస్తున్ననట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలకు టి-ఫైబర్ ద్వారా సురక్షితమైన హై-స్పీడ్ ఇంటర్నెట్ ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 424 మండలాల్లోని 8,888 గ్రామపంచాయతీలకు, 4,800 ప్రభుత్వ సంస్థలకు ఫైబర్ అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరాంతానికి 50 వేల ప్రభుత్వ సంస్థలకు ఈ సౌకర్యం కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకొని.. 9.39 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర డేటా సెంటర్ ఆధునికీకరణ కోసం అదనంగా రూ.100 కోట్లను బడ్జెట్‌లో కేటాయించినట్లు చెప్పుకొచ్చారు. తెలంగాణ పశ్చిమ ప్రాంతంలోని కొడంగల్ ముమ్ముందు ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందనుందని అన్నారు. కొత్తగా నిర్మించనున్న రేడియల్ రోడ్-2 సమీపంలో భారీ ఇండస్ట్రియల్ పార్కుల కోసం భూములను సమీకరించనున్నామని చెప్పారు. కొడంగల్ మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్‌ను కూడా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టును వేగంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. 3,245 ఎకరాల విస్తీర్ణంలో జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలకు రూ.241.96 కోట్ల కేటాయించామన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న యూనిటీ మాల్‌కు రూ.173.16 కోట్లను, పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహకాలకు మరో రూ.655 కోట్లను దాంతో పాటుగా హైదరాబాద్ నగరం మినహా మిగిలిన ఉమ్మడి 9 జిల్లాల్లో కొత్త పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి కోసం రూ.146.50 కోట్లను ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిందని చెప్పుకొచ్చారు.

# హుజూరాబాద్ బీఆర్ఎస్‌లో సెగలు.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతల తిరుగుబాటు



**హుజూరాబాద్, మార్చి 21:** హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్(బీ-రా) పార్టీలో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. గత కొంత కాలంగా కౌశిక్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహారశైలిపై విసిగి పోయిన స్థానిక నేతలు, అనుచరులు త్వరలో పార్టీకి గుడ్ బై చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే భవిష్యత్ కార్యాచరణపై జమ్మికుంటలో రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో సుమారు వందమందికిపైగా పాల్గొన్నట్లు సమాచారం. ఈ పరిణామాలు నియోజకవర్గ రాజకీయాల్లో పెను సంచలనంగా మారాయి. శుక్రవారం రాత్రి జరిగిన రహస్య సమావేశంలో పలువురు నేతలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కౌశిక్ రెడ్డి నిర్ణయాల వల్ల నియోజకవర్గంలో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడే వారిని కాదని, తన సొంత అజెండాను అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరం కలిసికట్టుగా ఉండి పార్టీని, తమ రాజకీయ భవిష్యత్ ను కాపాడుకుంటామని తీర్మానించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ముసలం కాస్త పార్టీ ఫిరాయింపుల వైపు దారితీసేలా కనిపిస్తోంది. ఇప్పటికే అసంతృప్తి నేతలు కొందరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. త్వరలోనే జిల్లా మంత్రి సమక్షంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు హస్తం గూటికి చేరే అవకాశం ఉందని అంటున్నారు. మరి ఈ వ్యవహారంపై గులాబీ బాస్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# రంజాన్ పండగ వేళ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ప్రార్థనలు



**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపిస్తోంది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు (శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగ నేడు జరుపుకుంటున్నారు.

# హైదరాబాద్ సమోసాలు ఇలా తయారుచేస్తారా అమ్మ బాబోయ్



**హైదరాబాద్ :** బిర్యానీ ఎంత ఫేమస్సో.. ఇరానీ చాయ్, వేడివేడి సమోసా అంతే ఫేమస్. నగరవాసులు గరం గరం చాయ్‌తో పాటు వేడి వేడి సమోసాలను అమితంగా ఇష్టపడతారు. అయితే మీరు ఎంతో ఇష్టంగా ఆరగించే ఆ సమోసాలు ఎక్కడ తయారవుతున్నాయి వాటిలో వాడే పదార్థాలు ఎంతవరకు సురక్షితం అని ఎప్పుడైనా ఆలోచించారా జియాగూడలో ఒక సమోసా తయారీ కేంద్రాన్ని చూస్తే మీరు అవాక్కవ్వడమే కాదు. ఆ దృశ్యాలు చూస్తే 'యాక్.. తూ' అనకుండా ఉండలేరు. అపరిశుభ్రమైన వాతావరణం, కుళ్లిన పదార్థాలు, ప్రాణాలు తీసే కల్తీ నూనెతో తయారవుతున్న ఈ సమోసాల గుట్టును టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలోని జియాగూడలో ఎటువంటి అనుమతులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో సాగుతున్న ఒక భారీ సమోసా తయారీ యూనిట్‌పై హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ (), టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. అబ్దుల్ రషీద్ అనే వ్యక్తి గత కొంతకాలంగా ఈ కేంద్రాన్ని నిర్వహిస్తుండగా.. విచారణలో తెలిసిన విషయాలు అధికారులను సైతం విస్మయానికి గురిచేశాయి. ఈ యూనిట్‌కు ఎటువంటి లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ క్లియరెన్స్ లేదు. సమోసాల తయారీకి కుళ్లిన ఉడికించిన కోడిగుడ్లు, నాణ్యత లేని స్వీట్ కార్న్, నాసిరకం మైదా పిండిని వాడుతున్నట్లు గుర్తించారు. ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమైన రీతిలో పదే పదే మరిగించిన నూనెనే వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దాంతో పాటు ఎటువంటి శుభ్రత లేకుండా సమోల మధ్యే నడుస్తూ అక్కడి పనివారు వాటిని తయారు చేయటాన్ని గుర్తించారు. ఈ దాడిలో రూ.5 లక్షల విలువైన కల్తీ ఆహార పదార్థాలు, యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వేల సంఖ్యలో తయారు చేసిన సమోసాలు, మైదా బస్తాలు, యంత్రాలు ఉన్నాయి. నిందితుడు అబ్దుల్ రషీద్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేశారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సిటీ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో పౌరులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు.

# డిండి, వట్టెంకు సమాన ఎత్తులో నీరందించాలి



**రామగిరి, మార్చి 21 :** ఏదుల రిజర్వాయర్ నుండి డిండి, పాలమూరు-రంగారెడ్డి (వట్టెం) ప్రాజెక్టులకు ఎలాంటి వివక్ష లేకుండా ఒకే లెవల్‌లో నీటిని సరఫరా చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండలోని మగ్దూం భవనంలో శనివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లోని ఫ్లోరైడ్, కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి (వట్టెం) ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుండి 440 మీటర్ల ఎత్తు నుంచే నీటిని తరలించే అవకాశం కల్పిస్తుండగా, డిండి ప్రాజెక్ట్‌కు మాత్రం 436 మీటర్ల ఎత్తు నుండి నీటిని తీసుకునేలా నిబంధనలు విధించడం నల్లగొండ జిల్లాపై జరుగుతున్న అన్యాయమన్నారు. డిండి ప్రాజెక్టు విషయంలో నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ, కొంతమంది ఇంజినీర్లు అమసరిస్తున్న ద్వంద వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు.

# టీడీపీ కార్యకర్తల కుటుంబాలే లక్ష్యంగా రెచ్చిపోయిన వైసీపీ మూకలు

**అనంతపురం**: ఉరవకొండ మండలం రేణుమాకులపల్లెలో వైసీపీ సైకో మూకలు వీరంగం సృష్టించాయి. టీడీపీ కార్యకర్తల కుటుంబాలే లక్ష్య ంగా దాడులకు తెగపడ్డాయి. టీడీపీ కార్యకర్తల ఇళ్లల్లోకి చొరబడి మహిళలు, చిన్నారులపై విచక్షణారహితంగా దాడులకు పాల్ప డ్డారు. ఉగాది పండుగ సమయంలో(శుక్రవారం రాత్రి) ఆనందంగా ఉన్న టీడీపీ కార్యకర్తల కుటుంబాలపై వైసీపీ సర్పంచ్ రామాంజనేయులు, అతని అనుచరులు విచక్షణారహితంగా దాడి చేశారు.మహిళలు, చిన్నారలని చూడకుండా రెచ్చిపోయారు. ఇష్టమట ్చిచ్చినట్లు కొట్టి తీవ్రంగా గాయపరిచారు. వైసీపీ కార్యకర్తల దాడులకు అడ్డుపడిన స్థానిక మహిళలనూ చితకబాది కార్లు, ద్విచక్రవాహనాలను ధ్వంసం చేశారు. వారి దాడిలో పలువురు మహిళలు, చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం




రాత్రి నుంచి రేణుమాకులపల్లెలో పోలీసుల పికెటింగ్ కొనసాగుతోంది. దాడికి తెగపడిన సర్పంచ్ రామాంజనేయులుతోపాటు కొంత మంది అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరికొంతమంది వైసీపీ కార్యకర్తలు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. పారిపోయిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో వైసీపీ మూకల వీరంగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలని చూడకుండా దాడికి పాల్ప డిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను పయ్యావుల కేశవ్ ఆదేశించారు

# ఏఐతో శ్రీవారి దర్శనం మరింత సులభతరం

**తిరుమల:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో సామాన్య భక్తుడిలా మారిపోయారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆయన తన కాన్వాయ్‌ను పక్కన పెట్టి, తిరుమల వీధుల్లో కాలినడకన తిరుగుతూ భక్తులతో ముఖాముఖి మాట్లాడారు. భక్తుల కష్టసుఖాలను, టీటీడీ అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తిరుమల ప్రసాదం విశిష్ఠతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని భక్తులతో అన్నారు. గతంతో పోలిస్తే లడ్డూ నాణ్యత, రుచి చాలా బాగుందని భక్తులు ముఖ్యమంత్రికి వివరించారు.
దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు ఈ సందర్భంగా సీఎంను కోరారు. భక్తుల విజ్ఞప్తిపై స్పందించిన చంద్రబాబు, శ్రీవారి దర్శనాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూా×) సాంకేతికతను వినియోగించబోతున్నామని వెల్లడించారు. టెక్నాలజీ సాయంతో క్యూ లైన్ల



నిర్వహణను క్రమబద్ధీకరించి, భక్తులకు తక్కువ సమయంలోనే స్వామివారి దర్శనం కలిగేలా టీటీడీ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.భక్తుల భద్రత, సౌకర్యాల పర్యవేక్షణ కోసం తిరుమలలో ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్' ప్రాధాన్యతను సీఎం వివరించారు. పారిశుద్ధ్యం నుంచి భద్రత వరకు ప్రతి అంశాన్ని ఈ వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. మరోవైపు.. తిరుమల పర్యటనను ముగించుకొని రోడ్డు మార్గాన రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు మంత్రి లోకేష్, భువనేశ్వరి, దేవాన్ష్'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ప్రారంభించిన సీఎం..తిరుమలలోని పిండి మర ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ను ప్రారంభించారు సీఎం చంద్రబాబు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో టీటీడీ ఈ ల్యాబ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. సుమారు రూ.25 కోట్ల ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాల ఇకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దారు. సుమారు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు అంతస్తుల్లో ఈ ల్యాబ్‌ను నిర్మించారు.ల్యాబ్‌లో సుమారు 50 రకాల అత్యాధునిక యంత్రాలను అమర్చారు, ఇవి ఆహార పదార్థాల్లోని అతి సూక్ష్మమైన లోపాలు కూడా గుర్తించగలవు. భక్తులకు అందించే అన్నప్రసాదాలు , లడ్డూ ప్రసాదాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ఖీూూా× నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, టీటీడీ చైర్మన్, ఈవోతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టీడీపీలో విషాదం.. సీనియర్ నేత హనుమంతరాయ చౌదరి కన్నుమూత, పార్టీతో 40 ఏళ్ల అనుబంధం

**అనంతపురం జిల్లా :** టీడీపీలో విషాదం .. పార్టీ సీనియర్ నేత, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కన్నుమూశారు. కొంతకాలంగా గుండె, శ్వాస కోశ సంబంధిత సమస్యతో వంటి అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆయన్ను అనంతపురం, హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సపొందారు. అయితే శనివారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారు. హనుమంతరాయ చౌదరి టీడీపీలో సీనియర్ నేతగా ఉన్నారు. చౌదరి మరణంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, టీడీపీ నేతలు సంతాపాన్ని తెలిపారు. ఆదివారం ఉదయం సొంత ఊరు ఎర్రంపల్లిలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.' టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి గారి మరణం బాధ కలిగించింది. పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఆయన మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటు. ఈ సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు నా





ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు. హనుమంతరాయ చౌదరి కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి సర్పంచిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. ఆ తర్వాత టీడీపీ మండల పార్టీ అధ్యక్షులుగా, సింగల్ విండో అధ్యక్షులుగా వ్యవహరించారు. ఆయన 1998 నుంచి 2004 వరకు మార్ఫెడ్ ఛైర్మన్‌గా పని చేశారు. అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా, టీడీపీ రాష్ట్ర రైతువిభాగం అధ్యక్షుడిగా దాదాపు పదేళు (2000-2010) పదవిలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయనకు టీడీపీ టికెట్ దక్కింది.. కళ్యాణదుర్గం నుంచి పోటీచేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే 2019లో ఆయనకు టికెట్ దక్కలేదు.. అయినా సరే పార్టీలోనే కొనసాగారు.2024 ఎన్నికల్లో తనకు కానీ, కుమారుడు మారుతి చౌదరికి కానీ టికెట్ ఇవ్వాలని టీడీపీ అధిష్టానాన్ని హనుమంతరాయ చౌదరి కోరారు.. కానీ వారికి పోటీచేసే అవకాశం దక్కలేదు. అమిలినేని సురేంద్రబాబుకు టీడీపీ కళ్యాణదుర్గం టికెట్ ఇవ్వగా.. ఆయన గెలిచారు. అయినా సరే హనుమంతరాయ చౌదరి టీడీపీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడి పదవిలో ఉన్నారు. హనుమంతరాయ చౌదరికి (వీరేశ్ చౌదరి, మారుతిచౌదరి, ఉదయభాస్కర్ చౌదరి) ముగ్గురు కుమారులు ఉన్నారు.

# ఏపీలో ఐఏఎస్ ల బదిలీలు.. సీఆర్డీఏ కమిషనర్‌గా విజయరామరాజు, రెండు కొత్త జిల్లాలకు కలెక్టర్ల నియామకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేసింది. సీఆర్డీఏ కమిషనర్ కె కన్నబాబు బదిలీ అయ్యారు.. ఆయన్ను పౌరసరఫరాలశాఖ కమిషనర్‌గా నియమించారు. ఐఏఎస్ అధికారి కన్నబాబు 2025 జనవరిలో సీఆర్‌డీఏ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.. సరిగ్గా 14 నెలల్లోనే ఆయన బదిలీ అయ్యారు. ప్రస్తుతం సౌరబ్ గౌర్ పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. కన్నబాబును ఆ పోస్ట్‌కు బదిలీ చేయడంతో గౌర్‌ను రిలీవ్ చేసింది. ఏపీ ప్రభుత్వం సీఆర్డీఏ కమిషనర్‌గా వి విజయరామరాజును నియమించింది.. ఆయన పాఠశాల విద్య డైరెక్టర్‌గా ఉన్నారు.వీరితో పాటుగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మార్కాపురం, పోలవరం జిల్లాలకు పూర్తిస్థాయిలో కలెక్టర్లను కూడా నియమించారు. మార్కాపురం జిల్లా కలెక్టర్‌గా మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ ఎం విజయ సునీతను నియమించారు. పోలవరం జిల్లాకు కలెక్టర్‌గా ఆయుష్ విభాగం డైరెక్టర్ కొత్తమాసు దినేశ్‌కుమార్‌ను నియమించారు. ఏపీపీఎస్సీ కార్యదర్శి పట్టన్‌శెట్టి రవి సుభాష్‌కు మార్కెటింగ్ విభాగం డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యత అప్పగించింది ప్రభుత్వం. ఈ మేరకు




సీఎస్ జి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం అప్డేట్స్‌మరోవైపు ఏపీ ప్రభుత్వం దేవాదాయ ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా రిటైర్డ్ జిల్లా జడ్జి ఎన్.నాగరాజుని నియమించింది. గత ట్రైబ్యునల్ ఛైర్మన్‌గా ఉన్న కేవీఎల్ హరినాథ్ 2024 అక్టోబరు 24న రాజీనామా చేశారు.. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. తాజాగా నాగరాజును ఈ పోస్టులో నియమించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఐడీసీ (ఇండస్ట్రియల్ డెవలప్‌మెం ట్ కార్పొరేషన్) బోర్డు డైరెక్టర్‌ను నియమిం చింది. ఈ బోర్డులో సభ్యుడిగా ఉన్న భీమిశెట్టి మనోజ్‌కుమార్ రాజీనామా చేయగా.. ఆ తర్వాత ఏర్పడిన ఖాళీలో బిగినేపల్లి సందీప్‌ను నియమించడానికి ప్రభుత్వం అనుమతించింది. తాజాగా ఆయన నియామకానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీలో ఉన్నత విద్యాశాఖ పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి కీలక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండో షెడ్యూల్‌ను సవరిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. కాలేజీ విద్య కమిషనరేట్‌ను ఉన్నత విద్య కమిషనరేట్‌గా మార్పు చేశారు.. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ పరిధిలోని సాంకేతిక విద్య కమిషనరేట్‌ను ఉన్నత విద్య కమిషనరేట్‌లో విలీనం చేసిన సంగతి తెలిసిందే.

# విమాన టికెట్ల ధరలపై కేంద్రం దృష్టి.. ప్రయాణికులకు ఉపశమనం కల్పిస్తాం

**విశాఖపట్నం, మార్చి 21:**
పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు విమానయానరంగంపై ప్రభావం చూపుతున్నాయని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. విమాన టికెట్ల ధరల పెరుగుదల విషయంలో ప్రయాణికులపై భారం పడకుండా ఉండేలా చర్చిస్తున్నామని తెలిపారు. (శనివారం) విశాఖపట్నంలో రామ్మోహన్ నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సరిహద్దుల విషయంలో చర్చలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణం జరుగుతుందని. జీఎమ్‌ను నియమించారని అన్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై దృష్టి.కొత్తవలస - కిరండూల్(కేకే) రైల్వేలైన్ కోసం ఇంకా చర్చ జరుగుతోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. జగన్ హయాంలో రైల్వేజోన్ కార్యాలయ నిర్మాణానికి భూమి కేటాయించలేదని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై దృష్టి



సారించామని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టును జూన్ చివరి నాటికి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. విమానాశ్రయం ప్రారంభించే నాటికి రోడ్డు కనెక్టివిటీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో పాల్గొనటం ఆనందంగా ఉందని తెలిపారు. సీఐఐపై సీఎం చంద్రబాబుకు అపారమైన నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. విజన్ 2047 అమల్లో సీఐఐ ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.మా ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగింది.విశాఖ వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతమైందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగిందని తెలిపారు. ఈనెల 23వ తేదీన మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం అవుతుందని తెలిపారు. అనేక పెద్ద సంస్థలు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని తెలిపారు. ఉగాది రోజు జాబ్ క్యాలెండర్‌ను మంత్రి లోకేశ్ విడుదల చేశారని ప్రస్తావించారు. కూటమి హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుందని చెప్పుకొచ్చారు. జిల్లా, మండల స్థాయిలో సీఐఐ సదస్సులు నిర్వహించాలని రామ్మోహన్ నాయుడు సూచించారు.

# పిల్లల తిండిపై గరికపాటి సంచలన వ్యాఖ్యలు

**అమరావతి:** ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసిం హారావు ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారాన్ని రేపుతున్నాయి. ఒక ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా భోజనం పెట్టడం, పుస్తకాలు, బట్టలు ఇవ్వడాన్ని తీవ్రం గా తప్పుబట్టారు. ఈ క్రమంలో ఆయన పాఠ శాలకు వచ్చే పిల్లలను "శోభనపు పెళ్ళికొడుకులతో" పోల్చడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. విద్యార్థులు చదువు కోసం కాకుండా కేవలం ఉచిత భోజనం కోసమే బడికి వస్తున్నారనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడటంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు తమకు కావాల్సిన వస్తువులను స్వయంగా సమకూర్చుకుంటేనే వారికి చదు వుపై శ్రద్ధ ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చే కోడిగుడ్ల లెక్కలు చూసుకోవడానికే ఉపాధ్యా యుల సమయం సరిపోతోందని గరికపాటి చేసిన వ్యాఖ్యలు



అగ్నికి ఆజ్యం పోశాయి. దీనిపై సామాజిక మాధ్యమాల్లో స్పందించిన నెటిజన్లు, గరికపాటికి పేదరికంపై కనీస అవగాహన లేదని మండిపడుతున్నారు. కనీసం ఒక పూట తిండి దొరుకుతుందనే ఆశతో బడికి వచ్చే నిరుపేద చిన్నారులను అంత అమానవీయంగా పోల్చడం ఒక పండితుడికి తగదని పలువురు అభిప్రాయపడుతున్నారు. డ్రాపౌట్స్ తగ్గించడానికి, పోషకాహార లోపాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి మంచి పథకాన్ని కించపరచడం గరికపాటి అజ్ఞానానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


# మత్స్యకారులు ప్రతిష్ఠకి భంగం కలిగించే పనులు నేను ఎప్పుడూ చేయలేదు:

**నెల్లూరు:** తమిళనాడు బోట్ల విషయంలో తనపై సోషల్ మీడియాలో కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎంపీ బీద మస్తాన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు బోట్ల యజమానులు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల మధ్య నడుస్తున్న వివాదంపై నేను ఏ అధికారితోనూ, గ్రామస్థులతో మాట్లాడలేదని స్పష్టం చేశారు.(శనివారం) నెల్లూరు జిల్లాలో ఎంపీ బీద మస్తాన్ రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మత్స్యకారుల వివదాన్ని పరిష్కరిచాలని చేస్తున్న పోరాటానికి, ప్రయత్నాలు చేస్తున్నాయని ఎంపీ బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను కలగజేసుకోవడం లేదని క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని సీఎం చంద్రబాబుని కోరానని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజిన్ దృష్టికి ఈ విషయాన్ని తాను తీసుకెళ్తానని చెప్పుకొచ్చారు. మత్స్యకారులకి నిరంతరం సేవ చేసే తనపై అసత్య ప్రచారాలు సాగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.తన జీవితంలో మత్స్యకారులు, మత్స్యకార గ్రామాల ప్రతిష్ఠకి భంగం కలిగించే పనులు తాను



# ఎమ్మెల్యే వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు.. పూర్తిగా దగ్ధం!

**జయనగరం జిల్లా :**
ఏపీలోని విజయనగరం జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయా ణికులను దించేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికీ ఏ గాయం కాలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఒడిశాకు చెందిన ఒక ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నట్లు సమాచారం.



కాగా, బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇక పోలీసులు కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రయాణికులను ప్రత్యామ్నాయ మార్గాల్లో గమ్యస్థానాలకు పంపించేశారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111